# ఆశయాలకు సంకెళ్ళు

★



రచన: శ్రీ రాధేయ.

రాత్రి పందిగంటలు పైగా గడిచింది. సర్వాలంకార శోభిత వధువులా సింగారించుకొంది నగరమంతా. ప్రతిదీ కంటికి అందంగా గోచరిస్తూ వుంది, ఆనందించటానికి ముందు అనుభవిద్దామా! అనే ఆరాటం కలుగుతుంది సౌందర్యాకర్షితునికి.

ఉన్నట్లుండి రిక్షా మరో మలుపు తిరిగింది. అంతవరకూ ఏదో తెగని ఆలోచనలతో సతమతమయ్యే సారథి ఉలిక్కి పడ్డాడొక్కసారిగా...

అదేంటి? దారితప్పినట్లున్నావ్, అంటూ రిక్షావాణ్ణి హెచ్చరించాడు.

నాలాంటివి బాగా ఎరికే బాబూ! నేను దారి తప్పటానేంటి! అంటూ తనవైపు చూసి వెకిలిగా నవ్వాడు వాడు. వాడి నవ్వుతో తను సిగ్గుతో కుంచించుకుపోయాడు ... నేను చేస్తున్నది తప్పేనేమో ... అందుకే వీడికి కూడా అలుసైపోయాను ... తనకు తానే ప్రశ్నించుకొన్నాడు సారథి!

అయినా నాకు తెలీకడుగుతాను బాబయ్యా మీరీపనికి చాలా క్రొత్తవారిలాగున్నారే...ఒకసారి రుచిచూసారంటే నాసామిరంగా...ఆపైన వొదిలిపెడతారేంటి... ఒకప్రక్క అతివేగంగా రిక్షాత్రొక్కుతూ మాటిమాటికీ తనవంక నవ్వుతూ చూస్తూ నిలదీసి అడుగుతూంటే ఉన్నట్లుండి రిక్షాదూకి వెనక్కిపారిపోదామా అన్పించింది సారథికి. నువ్వు ఏ దురుద్దేశంతో వెళ్ళలేదుగా...జంకెందుకు! నిర్భయంగా వెళ్ళు నీ ఆదర్శాలు అమల్లోపెట్టటమే రచయితగా నీ బాధ్యత...అంటూ అంతరాత్మ ధైర్యం నూరిపోసింది...

ఇంతలో రిక్షా ఓ పాత బంగళాముందు నిలిచింది. దిగండి బాబూ! వచ్చేశాం! అన్నాడు వాడు. అబ్బ! చాలా దూరమే వచ్చేశామే...అన్నాడు జారి పోతున్న గుండెను ఎగద్రోసుకుంటూ. అబ్బ! తొందరగా దిగెయ్యండి బాబయ్యా! అవతల నాకూ చాలా కిరాయిలున్నాయి! అంటూ వాడు తొందరచేస్తూంటే చేసేదిలేక దిగేశాడు!

చూడు బాబూ! ఆ కనిపించే బంగళాలోనికెళ్ళండి! ఆపైన అన్నీ మీకే ఎరుకవుతవి! అన్నాడు ఎదురుగా కన్పించే బంగళావైపు వ్రేలెత్తి చూపుతూ!

అదిసరేగాని అక్కడెవరుంటారూ! ... అన్నాడు సారథి తనకేం పాలుపోక. అదేంటి బాబయ్యా! ఏమీ తెలీనట్టడుగుతారేం మీరు ఎవరికోసమైతే వచ్చారో వారే వుంటారందులో...ఎళ్ళండి! అంటూ తనవైపు ఓరచూసి కిసుక్కున నవ్వాడు వాడు!

నిజంగా వాడి నవ్వు తన గుండెల్ని చీల్చుతున్నంత బాధగా ఫీలయ్యాడు సారథి.

మారు మాట్లాడలేక వాడికి డబ్బులిచ్చి పంపేశాడు.

చేసేది లేక ముందుకునడిచాడు సారథి ధైర్యాన్ని కూడదీసుకొంటూ. నడుస్తూనే ఒక్కసారి తలెత్తి బంగళా వైపుచూశాడు! ఏవో అర్థంలేని కుభావనలన్నీ తన్నావరించుకొన్నట్లుగా ఫీలయ్యాడు.

బయటవరండాలో నిల్చొని చర్చించుకొంటున్న ఇద్దరు యువతులు మాటలు ఆపి తనను వింతగా చూడ్డం ప్రారంభించారు. ఎలాగో...గుండెలు చిక్కబట్టుకొని వరండాముందున్న మెట్లు ఎక్కి చూస్తూ పలికింది

చూశాడు. దయచేయండి బాబూ! అంటూ ఎదురొచ్చింది ఓ మధ్యవయస్కురాలు. పరమ పతివ్రతలా పమిట భుజంచుట్టూ కప్పుకొని. రండిసార్! ఇలారండి! అంటూ ఓ పాతికేళ్ళ యువకుడు మరోక షేక్‌హ్యాండిచ్చి రూంలోకి పిలుచుకొని పోయాడు. తనొక్కసారిగా క్రొత్తలోకం లోనికి అడుగు పెట్టినట్లుగావుంది సారధికి. తనను ఓ రూంలోకి పిలుచుకొనిపోయి మేనేజర్‌కు పరిచయంచేశాడు. అతను విష్ చేసి! చూడండిసార్ ఫస్ట్‌హాండ్ కావాలా సెకండ్‌హాండ్ కావాలా అన్నాడు తన మామూలు ధోరణిలో!

అప్పటికి స్ఫురించింది సారధికి అదోక లాడ్జింగ్ పేరుతో నడిచే బ్రోతెల్‌హౌస్ అని! ఫస్ట్‌హాండ్ ఓన్లీ... అన్నాడు తను అప్రయత్నంగా. ఓకే...ప్రస్తుతం ముగ్గురే వున్నారు...అందులో ఇద్దరే మీరెంచుకోవలసిన వారు, మూడో అమ్మాయి మాత్రం కష్టం...అన్నాడు నిర్లిప్తతతో.

ఏదీ...మూడో అమ్మాయి రూం నెంబరెంత?

నెంబరు ఎనిమిది...కానీ చూడండిసార్ మాటలతో మంచితనంతో ఆమెను జయించగలిగితే మాకూ మేలు చేసిన వారవుతారు, బలవంతం చేసిమాత్రం మా గుట్టురట్టు చేయకండిప్లీజ్...అన్నాడు మేనేజర్ అర్థింపుగా.

నో...నో...ఆ...భయమేమీ మీకక్కరలేదు...బైదిబై హౌమచ్ రేట్? ఫిఫ్టీఓన్లీ...

యాభైరూపాయలా!...ఆశ్చర్యపోయి నిగ్రహించుకొని వెంటనే డబ్బుచెల్లించాడు సారధి. బైదిబై... ఒక్కమాట ఆ అమ్మాయి ఒప్పుకోనిపక్షంలో నాడబ్బు వాపస్ ఇవ్వవలసి వుంటుంది అన్నాడు వెనక్కితిరిగి...

అలాగేసర్:

ఎందుకో ఆ సమయంలో ఎక్కడలేని తెగింపు తనకొచ్చిందంటే తనకు తానే నమ్మలేకపోయాడు సారధి.

నెంబరు ఎనిమిది రూం దగ్గరికెళ్ళి తలుపు తట్టాడు సారధి, జవాబుకానీ తలుపు తీయటంకానీ జరగలేదు, విసుగుచెందని విక్రమార్కుడిలా పదేపదే తలుపు చప్పుడుచేశాడు. ఏమైందో ఏమోగానీ మరోపదిహేను నిముషాలకు తలుపులు తెరుచుకొన్నాయి, ధైర్యంగా లోనికి అడుగేసి వెంటనే తలుపులు మూసేసుకొన్నాడు.

...గది నిశ్శబ్దంగావుంది.

పడకవైపు చూసాడు, గది అంతా చిమ్మ చీకటి కానీ...ఓ టేబుల్ లైట్ మాత్రం వెలుగుతూవుంది. ప్రక్కనే ఓ యువతి తనకేమీ పట్టనట్లు టేబిల్ పైన తల వాల్చి మగతగా పడుకొని వుంది..

తనరాక ఆమెలో ఎలాంటి చైతన్యం కల్గించలేదు కాబోలు అనుకున్నాడు. ఆశ్చర్యంనుండి తేరుకొని పరిశీలనగా ఆమెను చూశాడు. చక్కనిఛాయ, ఇరవై నిండినివయసు, కళ్ళుమాత్రం వర్షించటానికి సిద్ధంగా వున్న మేఘాల్లా ముఖమంతా విషాదంతో నిండివుంది. కానీ మగవాడు ఊహించుకొన్న అందాలన్నీ ఆమెలో వున్నాయనటానికి సందేహంలేదు.

ధైర్యంగా ఆమె దగ్గరికి నడిచాడు సారధి. తన అడుగుల చప్పుడుకు చటుక్కున తలెత్తి చూసింది. ఆ తీక్షణమైన చూపులకు అదిరిపడిపోయాడు సారథి.

ఎవరుమీరు? ఎందుకొచ్చారిక్కడికి?...

ఇక్కడికొచ్చేవారెవరో...వారెందుకొస్తారోకూడా మీకు తెలియదా...అన్నాడు గొంతుపెగల్చుకొని.

అదంతా నాకనవసరం దయచేసి మీరిక్కడినుండి వెంటనే వెళ్లిపోండి.

ప్లీజ్...అంది బ్రతిమాలుకొంటున్న ధోరణిలో తనవైపు దీనంగా చూస్తూ. తలెత్తి మరొక్కమారు ఆమెను నిశితంగా చూశాడు లైటువెలుతురుల్లో. ఆకర్షణీయమైన రూపురేఖలతో అందమైన ఒంపుసొంపులతో తన యవ్వనాన్ని సమటు చేస్తున్నదా అన్పించింది సారధికి.

మీకే చెప్పేది... అదేమిటి వేటగాడిలా చూస్తున్నారు...అంది నిగ్గదీస్తూ. పొమ్మని చెప్పేవారు... మరెందుకు రమ్మని తలుపులు తీశారు. అందుకే మీరెంతసేపు చప్పుడుచేస్తున్నా లెక్కచెయ్యలేదు...కానీ అవతలినుండి ఓర్పుగా తడుతూవుంటే ఈ నరకంనుండి తప్పించే మహానుభావుడెవరో నన్ను వెదుక్కుంటూ నాకోసం వచ్చాడేమోనన్న ఆశతో తలుపుతీశాను...

మరిప్పుడు మీకేం తెలిసింది...

తెలిసిందొక్కటే! మీరూ...కాముకులని...అంది తీక్షణంగా...ఆమాట చురుక్కున తగిలింది సారధికి. కానీ మరెందుకో ఆ అమ్మాయి ముఖం చూస్తుంటే కోపంరాలేదు సరికదా, పై పెచ్చు జాలికలిగింది తనకు.

చూడండి మిస్...మీ పేరేమిటో నాకు తెలియదు పోనీలెండి నేనెవరో మీకు తెలుసా?

తెలియదు... తెలుసుకోవాల్సిన అవసరం నాకులేదు

సమాధానం ఎప్పటిలాగే చురుగ్గా వచ్చింది.

చూడండి!... నేను ఏదురుద్దేశ్యంతో మీవద్దకు రాలేదు... నేను ప్రస్తుతం పేరున్న ఓరచయితను మీలాంటివారి జీవిత గాథలు మనోగత భావాలు తెలుసుకొని వాస్తవాన్ని చిత్రించాలనే ఆశయంతో మీ వద్దకు వచ్చానేగానీ, అనుభవించి ఆనందాన్ని పొందాలని మాత్రంకాదు. అందులోనూ ఈవృత్తికి విముఖముగా వున్న మిమ్మల్నే ఎంచుకొన్నానంటే నా మనోగతభిప్రాయం ఎలాంటిదో ఇప్పటికే మీకర్థంకాగలదు.

తనమాటలు ఆమెలో ఎలాంటి స్పందన కల్గించక పోగా ఎప్పటిలా చలనంలేని రాయిలాగే వుండిపోయింది.

మాట్లాడరేం...అన్నాడు రెట్టించి.

ఏంమాట్లాడమంటారు? ఇక్కడికొచ్చే ప్రతిమనిషీ మొదట సంధించే అస్త్రాలే ఇవి, చూడండి రచయితగారూ! ఊహాలకు, వాస్తవాలకు ఈ జీవితం చాలా దూరం. అందులోనూ ఈవృత్తిలో అడుగుపెట్టినవారు అన్నింటికీ దూరంగానేవుంటారు. ఈ బ్రతుకులను బాగుచేయటానికే మీరువచ్చారా అంది హేళనగా. పొరపడుతున్నారు, నన్నింకా సరిగా అర్థంచేసుకోలేదు మీరు అన్నాడు సందేహంగా.

కాదు...పొరపడింది మీరే...అనుభవాలతో వ్రాస్తే మీ ఆనందం మరింత పెరగవచ్చుననేగా మీ ఉద్దేశ్యం?

సారీ...నన్ను అర్థంచేసుకోవడానికి ప్రయత్నించండి!

నో...నో...మీ మగజాతే. అంత అడుగడుగునా ఆడదాన్ని అణగద్రొక్కడమేగా మీ ఆదర్శం... రెచ్చిపోతూ మాట్లాడుతూంటే ఆ కన్నుల్లో నిప్పుకణికలూ ముందుకు దూకుతున్నాయి.

మరోలా అనుకోకుంటే మీపేరేమిటో చెప్పగలరా? అని ప్రశ్నించాడు సారథి, ఎక్కడలేని నిగ్రహాన్ని ప్రదర్శిస్తూ.


పతిత...టక్కున జవాబిచ్చింది.

ఇంపాజిబుల్...మిమ్మల్ని మీరే కించపరుచుకొంటున్నారెందుకు మీ అసలు పేరు చెప్పండి.

అసలుపేరేదైనా వుండవచ్చు! ఇక్కడ చేరిన తర్వాత మాలాంటి వారందరికీ కలిసి లోకం నిర్ణయించిన పేరు పతిత.

ఏదైనకావచ్చు, మీరింకా ఈ వాతావరణాన్ని అసహ్యించుకొంటున్నారు కదూ! అదంతా ఎవడిక్కావాలి? ఇక్కడికి చేరిన స్త్రీకి సార్థకమయ్యేపేరే అది. చూడండి ఈకొన్ని నిముషాల్లోనే మీరంటే అభిమానం యేర్పడింది నాకు, అందుక్కారణం మీ మాటల్లోని చిత్తశుద్ధి, పట్టుదల, చెప్పండి మీకథ వ్రాస్తాను అన్నాడామె ముఖంలోకి పరిశీలనగా చూస్తూ.

...హు...నాకథ వ్రాస్తారా? ఏమని వ్రాస్తారు.




మీకు తెలుసా? మీరు ధరించియున్నది.

సి. టెక్స్

బనియన్లని?

లేనిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను

కొని ధరించండి.

అవి:- చక్కని అల్లిక - సరైన కొలత,

దీర్ఘకాల మన్నిక, ధరించితే హాయి నిచ్చును.

: తయారించువారు :

Grams : CEETEX Phone : 21290

CHOWDAMBIKAI KNITTING CO.,

KAMARAJ ROAD : TIRUPUR - 638604

అంది సూటిగా వశ్నిస్తూ.

మీ జీవితాన్ని వ్రాస్తాను.

అయితే వ్రాయండి... మాలాంటివారి జీవితాలు మీ కబంధహస్తాల్లో నే ముగిసిపోతూన్నాయని వ్రాయండి.

ఆమె తిరస్కారానికి చిర్రెత్తుకొచ్చింది సారధికి.

హాలాహలాన్ని మింగిన గరళ కంఠుడిలా తన కోపాన్ని దిగ్రమింగుకొంటున్నాడు.

చూడండి! మగవారంతా నీచులేనని మీరు భ్రమ పడుతున్నారు.

స్టాపిట్...ప్లీజ్ గెటవుట్...,అంది గది దద్దరిల్లి పోయేలా బిగ్గరగా అరుస్తూ.

అంతే... సారధిలోని సహనం పూర్తిగా చచ్చిపోయింది. ఏపవిత్రాశయంతో అక్కడికి అడుగుపెట్టాడో ఆశనిరాశంకాగా అంతులేని ఆవేశంతో అతని నరాలు ఉబికాయి అక్షణంలో.

చూడండి! కడసారిగా చెబుతున్నా... కాదు... హెచ్చరిస్తూన్నా! మీరు నా ఆశయంతో సహకరిస్తారా? లేదా! చెప్పండి... నిగ్గదీశాడు సారధి.

లేదంటే... అంది మొండిగా.

మిమ్మల్ని బలవంతంగా లొంగదీసుకొని మిమ్మల్ని ఏమైనా చెయ్యగలను అన్నాడు, తాను పెరుసుగా.

నాకు ముందే తెలుసు, మీలో పశుత్వం తప్ప మానవత్వం లేదని అంది తన వైఖరిని ముందే పసిగట్టినట్లు.

డోంట్ టాక్ రబ్బిష్ గద్దించాడు సారధి. మీరుహద్దు మీరిప్రవర్తించబోతున్నప్పుడు నేను హద్దుమీరి మాట్లాడటం ఏమంత గొప్పకాదు. మీలో సభ్యత సంస్కారం ఏమాత్రమున్నా, వెళ్ళిపొండి. దయచేసి ఈ ఛాయలకు ఎన్నాడూ రాకండి! మీక్షణికోద్రేకాలకు మమ్మల్ని బలి చేయకండి! ప్లీజ్ ... గెటవుట్ ... అంటూ తనరెండు చేతుల్లో ముఖాన్ని దాచుకొని ఏడ్వసాగింది.

ఆనాడు...మహాసభలో రారాజుపొందిన అవమానం ఇంతకంటె గొప్పదా? ఒక్కసారి సర్వ రక్తనాళాలూ గడ్డకట్టేలా పరిహసించి, పరాభవించిన పంచభర్తృక పాంచాలి అంశంలో ఈమె జన్మించిందా అనిపించింది సారధికి.

ఒక్కసారిగా క్రోధా వేశంలో ఊగిపోయాడు. మానవత్వం మాయమై పశుత్వం ఆవహించిందా క్షణం!

భయంతో కంపించుకుపోయిందామె. వెనుకటి గాంభీర్యం సడలి పోయింది ఒక్కసారిగా.

ఆగండి! దగ్గరకురాకండి! అంది, కోరలులేని త్రాచులా బుసకొడుతూ. ఇందాకా మంచిగా మనిషిగా అడిగాను. కానీ రెచ్చిపోయి నన్ను రెచ్చగొట్టావు, ఇప్పుడు పశువుగా కసిగా నిన్ను అనుభవిస్తాను. నువ్వు చేసే అవమానానికి ఇదే నాప్రతీకారేచ్ఛ, అంటూ దగ్గరగా నడిచి పొదిలిపట్టుకున్నాడు.

విదిలించి కొట్టింది.

రెచ్చిపోయిన వేటగాడికవిలా రెక్కలువిచి విరిగి కౌగిలించుకొన్నాడు.

...ఆశ్చర్యం! గట్టిగా పొలికేక పెట్టి కప్పలా కూలి పోయింది.

అంతే...

మరుక్షణమే... సారధిచేతికి సంకెళ్ళు... కాదు... కాదు తన ఆదర్శానికి సంకెళ్ళు...

న్యాయాలయంలో చట్టం సారధిని శిక్షించింది... ఆ స్త్రీని రక్షించింది...

తన సంకెళ్ళు... ఆమె సంకెళ్ళను త్రెంచ గలిగాడు...



ఆండాల్ మూవీస్‌వారి "అల్లరి పిల్లలు" చిత్రంలో జయచిత్ర, నాగభూషణం.